నవభూమి
హైదరాబాద్
27 ఏప్రిల్,2025 ఆదివారం|పేజీలు:6
www.epaper.navabhoomi.in

# భూభారతి సదస్సు రసాభాస

- భూ భారతి చట్టం అవగాహన సదస్సులో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, రెవిన్యూ అధికారులు, రైతులు
- కబ్జాదారుడు బాలకృష్ణపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కుత్బుల్లాపూర్‌లో కబ్జాకు గురైనా ప్రభుత్వం భూములను రక్షించాలని కలెక్టర్‌కు వినతి
- కుత్బుల్లాపూర్‌లో భూ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం:కలెక్టర్ గౌతమ్





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26: (నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా దుండిగల్ మునిసిపల్ పరిధిలో బహదూర్ పల్లి ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టపైఅవగాహన సదస్సు రసాబాసాగా భూ భారతి సదస్సు .దుండిగల్ మున్సిపల్ పరిధిలోని ఓ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన భూభారతి సదస్సు కు ముఖ్య అతిథిగా అతిథిగా మేడ్చల్– మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ , రెవిన్యూ శాఖ అధికారులు హాజరయ్యారు ఈ అవగాహన సదస్సు లో రైతులు ధరణీలో తమకు వచ్చిన సమస్యలను కలెక్టర్ దృష్టి కి తీసుకొనివచ్చారు...దానికి కలెక్టర్ స్పందిస్తూ వీలైనంత త్వరగా అధికారులు మీ అభ్యర్థనలను పరిశీలిస్తారని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ రైతులకు భూభారతి చట్టం రైతులకు అనుగుణంగా ఉంటుంది అని అన్నారు. భూ భారతి చట్టం పై కొన్ని అంశాలను వివరిస్తూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డులను రాష్ట్ర ప్రభుత్వము భూ భారతి పేరుతో తీసుకురావడం జరిగిందన్నారు. రికార్డులలో తప్పుల సవరణకు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మ్యుటేషన్,,పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ , పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూభారతి తోడ్పడుతుందని తదితర అంశాలపై వివరిస్తూ రైతులకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. దూల పల్లి కి చెందిన ఓ తమ భూమి కాజేసిన అతనిపై చర్యలు తీసుకోని భూమి ఇప్పించాలని కలేక్ట్ కు విజ్ఞప్తి చేసింది . జగద్గిరిగుట్టలో సర్వే నెంబర్ 348/1లో భూ బకాసురుడు బాలకృష్ణ పై చర్యలు తీసుకోవాలన్నారు. పిరికి చెరువును కన్పించకుండా చేశాడని నాయకులు కాలే క్టరతకు ఫిర్యాదు చేశారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం లో కుత్బుల్లాపూర్ లో వేలాది కోట్ల రూపాయల భూములను కాజేశారని ,ఇపుడు ఆ భూములను బయటకు తీసి , రక్షించాలని కోరారు. మేడ్చల్ మార్కెటింగ్ చైర్మన్,గ్రంధాలయ చైర్మన్, రెవెన్యూ అధికారులు , రైతులు పాల్గొన్నారు

## అక్రమాస్తులు కూడబెట్టారని అభియోగంపై
## ఇరిగేషన్ ఈఎన్‌సి హరీరాం అరెస్ట్


- భారీ అక్రమాస్తుల గుర్తింపు
- విల్లాలు, ఇండిపెండెంట్ ఇళ్ళు, పొలాలు, ఫార్మ్ హౌస్‌లు ఫ్లాట్లు
- బంగారం, బ్యాంకు బాలన్స్



**కొత్తగూడెం ఏప్రిల్ 26 నవభూమి ప్రతినిధి:** ఇరిగేషన్ ఇంజినీర్ ఇన్ చీఫ్ వద్ద ఏసీబీ భారీ స్థాయిలో అక్రమాస్తులు గుర్తించింది. ఆయన తన అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమాస్తులు కూడబెట్టారని అభియోగంపై శనివారం ఆయనను అరెస్ట్ చేశారు. షేక్ పేటలో ఒక విల్లా, కొండా పూర్‌లో మరో విల్లామాదాపూర్, నార్సింగి, శ్రీనగర్ లో ఫ్లాట్లు, అమరావతిలో కమర్షియల్ ప్లాట్,మార్ఖూర్ లో 28 ఎకరాలు భూమి,పఠాన్ చెరువు లో 20 గుంటల భూమి,హైదరాబాద్ శ్రీనగర్ కాలనిలో 2 ఇండిపెండెంట్ ఇళ్లు,బొమ్మల రామారం లో ఒక ఫార్మ్ హౌస్, 6 ఎకరాలు మామిడి తోటకొత్తగూడెం లో నిర్మాణం లో ఉన్న ఒక భవనం,కుత్బుల్లా పూర్ లో, మిర్యాలగూడ లో ఓపెన్ ప్లాట్ఒక బి ఎం డబ్ల్యూ తో సహా రెండు కార్లు,బంగారు నగలు, బ్యాంకు డిపోసిట్స్ ఉన్నాయి. విచారణ కొనసాగుతోంది. హరి రామ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఆస్తుల విలువ మార్కెట్ రేటు ప్రకారం చాలా ఉంటుంది. హైదరాబాద్ లో ఖరీదైనా ప్రాంతాల్లో మొత్తంగా ఆయన వద్ద రెండు విల్లాలు, 34ఎకరాల 20 గంటల భూమి, ఆంధ్రాలో ఒక కమర్షియల్ ప్లాట్, 5 ఫ్లాట్లు, మొత్తం 2 కార్లలో ఒక బిఎండబ్ల్యూ కారు, ఒక ఫామ్ హౌస్, మూడు ఇండిపెండెంట్ హౌస్ లు. ఇవన్నీ ఇప్పటి వరకు ఏసీబీ అధికారులకు దొరికిన సమాచారం ఇంకా దొరకనేది ఇంకేం ఉందో బినామీ పేర్ల మీద కాళేశ్వరంలో కమిషన్లలో ఇంకెంత సంపాదించారనే వ్యాఖ్యలు వినిపిస్తున్న విచారణ కొనసాగుతుంది. ఇరిగేషన్ శాఖ ఈ ఎన్ సి నే ఇంత సంపాదించాడంటే మిగతా వాళ్ళ అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చున్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి

# వెళ్లిపోవాల్సిందే!

- హైదరాబాద్‌లో 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు గుర్తింపు
- నలుగురికి మాత్రమే షార్ట్ టెర్మ్‌వీసాలు
- ఆ నలుగురు పాకిస్థానీలకు నోటీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 26:** నగరంలో ఉన్న నలుగురు పాకిస్థానీలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రేపటి (ఆదివారం)లోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ నలుగురు షార్ట్ టర్మ్ వీసా (ఎస్‌టీవీ) హోల్డర్స్‌గా ఉన్నట్లు గుర్తించారు. అలాగే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో కలిపి మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసా మినహాయిస్తే మిగతా అందరికీ లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నట్టు తెలుస్తోంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే.

దీంతో షార్ట్ టర్మ్ వీసా కలిగిన నలుగురు పాకిస్థానీలకు హైదరాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. తాము ఇచ్చిన గడువులోపు దేశం విడిచి వెళ్లకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో తెలంగాణ పోలీసు శాఖ స్పష్టంగా పేరింది. ఈ నలుగురులో ఇద్దరు పాతబస్తీలో ఉంటుండగా, మరో ఇద్దరు మరో ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఎస్‌బీ ఇచ్చిన సమాచారంతో నలుగురికి దేశం విడిచి వెళ్లాలంటూ పోలీసులు నోటీసులు జారీ చేశారు.

కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాహ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందారు. ఈ ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇందులో భాగంగా భారత్‌లో ఉన్న పాకిస్థానీల వీసాలు రద్దు చేస్తూ కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 26 తర్వాత పాకిస్థానీయలు దేశం విడిచి వెళ్లాల్సిందే అని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 27 తరువాత పాకిస్థానీయుల వీసాలు పనిచేయవు. అలాగే మెడికల్‌పై వచ్చిన పాకిస్థానీయులు వీసాలకు ఏప్రిల్ 29 వరకు గడువు విధించింది కేంద్రం. పాక్ ప్రజల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. రాష్ట్రాల్లో ఎంత మంది పాకిస్థానీయులు ఉన్నారో గుర్తించి వారిని వెంటనే దేశం విడిచి వెళ్లాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశారు. అలాగే తెలంగాణలో ఉన్న పాకిస్థానీయులు కూడా వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని పోలీసులు నోటీసలు జారీ చేస్తున్నారు. రేపటిలోగా రాష్ట్రాన్ని విడిచి స్వదేశానికి వెళ్లిపోవాలని.. ఒకవేళ గడువులోపు దేశం విడిచి వెళ్లని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

**హై అలర్ట్.. హైదరాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత**

భాగ్యనగరంలో హై అలర్ట్ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీలోని చార్మినార్ వద్ద లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భద్రతను పర్యవేక్షిస్తు న్నారు. నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనలకు హాజరవ్వాలని ముస్లింలకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారు. మరికాసేపట్లో చార్మినార్ మక్కా మసీద్ వద్ద ముస్లింల ప్రార్థనలు ప్రారంభంకానున్నాయి. ఈక్రమంలో చార్మినార్ వద్ద భద్రతను సౌత్ జోన్ డిసిపి స్నేహ మిశ్రా పర్యవేక్షిస్తున్నారు.

మరోవైపు.. పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అమాయ కుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను అంతమొందిం చాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలంటూ దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నిరసనలు చేపడుతున్నాయి. అలాగే హైదరాబాద్‌లోని బేగంబజార్లోని వ్యాపారస్తులు నిరసన చేపట్టారు. పహెల్గామ్ టెర్రరిస్ట్ దాడికి నిరసనగా మధ్యాహ్నం వరకు బేగంబజార్ బంద్‌కు బేగంబజార్ వ్యాపారస్తులు పిలుపునిచ్చారు. టెర్రరిస్టుల చిత్ర పటాలను దహనం చేసి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యాపారస్తులు భారీగా ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ ఎన్ని కవ్వింపు చర్యలు చేసిన భారత్ భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రధాని మోడీకి భారత ప్రజలు అండగా ఉంటారని బేగంబజార్ వ్యాపారస్తులు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై అతి త్వరలో భారత్ ప్రతీకారం తీసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. దాడిలో మృతి చెందిన వారికి ర్యాలీగా వ్యాపారస్తులు శ్రద్ధాంజలి ఘటించారు.

హైదరాబాద్‌లో లజీజ్ అఫేర్ 3
తొలి ఔట్ లెట్ ప్రారంభం

## వేసవి సంస్కృత సంభాషణ శిక్షణా శిబిరం



**హైదరాబాద్, ఏప్రిల్ 26, (నవభూమి):** సంస్కృత సంభాషణ వేసవి శిక్షణ శిబిరం సంస్కృత భారతి తెలంగాణ శ్రీ హయగ్రీవ విద్యాదాయిని సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వేసవి సంస్కృత సంభాషణ శిక్షణా శిబిరము ఈరోజు శుక్రవారం 25/4/2025 న ఉదయము ఎనిమిది గంటలకు సరూర్‌నగర్ లోని హుడా కాలనీలో సౌమ్య వెస్ట్ అపార్ట్మెంట్‌లో ప్రారంభించడమైనది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రవచనకారిణి కుమారి శిల్పా దీదీ హాజరై జ్యోతి ప్రజ్వ

## బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

### తెలంగాణ ఉద్యమకారుడు రాములు గౌడ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 26, (నవభూమి ప్రతినిధి) :** ఈ నెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు రాములు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచం నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రావాలన్నారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది శభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా ఆదివారం జరిగే చలో వరంగల్ సభకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలందరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు

## తప్పిపోయిన బాలున్ని తల్లితండ్రులకు అప్పగించిన బాచ్‌పల్లి పోలీసులు

**కుత్బుల్లాపూర్ - ఏప్రల్ : 26(: నవభూమి ప్రతినిధి)** తప్పిపోయిన బాలుడి అచూకి , అంటే 26-04-2025న, సంగారెడ్డి జిల్లా బొల్లారం గ్రామంలోని ఖాజీపల్లి నివాసి, మల్లంపేటలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో యుకెజి విద్యార్థి 8 సంవత్సరాల వయస్సు గల మాదేరిమెట్ల హర్ష వర్ధన్ అనే బాలుడు ఖాజీపల్లిలోని తన నివాసం నుండి తప్పిపోయాడు. బాచుపల్లి గ్రామంలోని రోడ్ల వెంట తిరుగుతుండగా, బాచుపల్లి పోలీసులు తమ సాధారణ పెట్రోలింగ్ సమయంలో గమనించారు. బాలుడిని సురక్షితంగా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కుతీసుకువచ్చారు. తప్పిపోయిన బాలుడు అందించిన సమాచారం ఆధారంగా, పోలీసులు అతని తల్లిదండ్రులను గుర్తించి వెంటనే వారికి సమాచారం అందించారు. ఆ తర్వాత, వివరాలను ధృవీకరించిన తర్వాత, బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.



# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అన్ని రంగాల్లో సద్వినియోగం జరగాలి: గద్దర్ కుమారుడు సూర్యకిరణ్

- తెలంగాణలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల సబ్ ప్లాన్ కేటాయింపులు, ఖర్చులు తద్వారా దళితుల సంక్షేమం,అభివృద్ధి, రక్షణ పథకాల అమలుపై ఉన్నత స్థాయి సమీక్ష జరపాలి





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 26:** తెలంగాణలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అన్ని రంగాల్లో సరైన వినియోగం జరిగే విధంగా రాష్ట్రస్థాయిలో దళిత అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష జరపాలని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ , అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అస శ్రీరాములు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్, అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల వినోద్ లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యను హైదరాబాదులో ఆయన కార్యాలయంలో శనివారం కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధులు సరియైన పద్ధతిలో వినియోగిస్తున్నారా లేదా అనే అంశాన్ని కమిషన్ పర్యవేక్షించాలి. గతంలో చాలా సందర్భాల్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర కార్యక్రమాలకు దారిమళ్ళించినట్లు చర్చల్లో ఉంది.

రాజ్యాంగపరమైన హక్కుగా ప్రతి దళిత వాడ , ప్రతి చెంచుగూడెం, ప్రతి లంబాడి తండా, ఆదివాసిగూడలకు మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధిత నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని

సబ్ ప్లాన్ నిధుల పైన సరియైన పర్యవేక్షణ లేని కారణంగా చాలాసార్లు కేటాయించిన నిధులు ఖర్చు కావడం లేదు . ఇది అంశం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. విద్యాపరంగా హాస్టల్లో మెరుగైన వసతులు ఏర్పాటు చేయటానికి ఇంకా అదనంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది .. ఇప్పటికే చాలా హాస్టల్లో బాలికల హాస్టల్లో బాత్రూంలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న సంగతి అందరికీ తెలుసు సాధ్యమైనంతవరకు విద్యకు సంబంధించిన అంశాలతో పాటు మౌలిక సదుపాయాల కూడా ప్రాధాన్యతనివ్వడం చూడాలని వారు విజ్ఞప్తి చేశారు . ప్రతి మండల స్థాయిలో విజిలెన్స్ మానిటర్ కమిటీలు తప్పనిసరి సమావేశం అయ్యేటట్లు చూడాలి. సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి కమిషన్ ఆదేశించాలని కోరారు వీటితోపాటు ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన హామీల అంశాల పై చర్చించాలని కోరారు . అందులో అంబేద్కర్ అభయ హస్తం పథకం మార్గదర్శకాల విడుదల ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ విడుదల హస్టళ్ళు,గురుకులాలలో కనీస సదుపాయాల కల్పన హైదరాబాదు పబ్లిక్ స్కూల్ లో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ప్రవేశానికి ఈ విద్యా సంవత్సరం నొటిపికేషన్ విడుదల,హస్టళ్ళ మూసివేత,పుస్తకాల పంపిణి, వివిధ పద్ధతుల కింద పనిచేసిన పెండింగ్ బకాయి ల విడుదల బెస్ట్ అవలెబుల్ పథకం నిధల విడుదల ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు,బాధితులకు నష్టపరిహారం, పునరావాస కల్పన అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు

# పర్యావరణ పరిరక్షణకు చెరువుల పునరుద్ధరణ ఎంతో కీలకం

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్









**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఆచారి కుంట చెరువును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూగర్భ జలాల నీటిమట్టం సమృద్ధిగా పెరిగినట్లయితే భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి ఉండదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులను పునరుద్ధరించామని, రానున్న రోజుల్లో కూడా ఆచారి కుంట చెరువు అభివృద్ధికై మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా, మీ సేవకునిగా ఎన్ని నిధులైన కేటాయించి అభివృద్ధి పరుస్తామన్నారు. చెరువు అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, పిల్లల ఆటవిడుపుకై పార్క్ అభివృద్ధి పనులకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సాయి బృందావన్ ఎస్టేట్స్, వెంకట సాయి హొమ్స్, స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ వాసులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతోసత్కరించారు. అంతకముందు సాయి బృందావన్ ఎస్టేట్స్ వద్ద శ్రీ బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్, సాయి బృందావన్ ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బ శ్రీనివాసరావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , మహిళా నాయకురాలు, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పేట్ బషీరాబాద్ పియస్ పరిధి గ్రీన్ పార్క్‌లో దారుణం



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** అప్పడే పుట్టిన పసి కందు మృత దేహాన్ని ను ఖాళీ స్థలంలో వదిలి వెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు స్దానికుల సమాచారం తో ఘటన స్థలం చేరుకొని పసి కందు మృత దేహాన్ని ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు.

# పహాల్గాన్‌లో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ

## చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు, చంద్రశేఖర్ రెడ్డి




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 26 ఏప్రిల్ -** పహల్గావ్ లో ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి జమ్ము కాశ్మీర్ పహాల్ గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాద దాడికి నిరసనగా, ప్రాణాలు కోల్పోయిన అమాయక టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని ఈరోజు సాయంత్రం చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దిల్సుఖ్నగర్ గౌతమ్ మోడల్ స్కూల్ దగ్గర నుంచి మెయిన్ రోడ్ నుంచి చైతన్యపురి శివాజీ విగ్రహం వరకు కాండిల్స్ ర్యాలీ నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు, మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది

# ఓల్డ్ మల్కాజిగిరిలో డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వి శ్రవణ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి -** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి లోని హనుమాన్ వ్యాయామశాల వద్ద సుమారు మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైపులైను పనులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ శనివారం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ ఈ నవీన్, రమేష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సునీల్, బక్క నాగరాజ్, జ్ఞానేశ్వర్, బాలకృష్ణ ,చంద్రయ్య పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో లజీజ్ అఫేర్ తొలి ఔట్ లెట్ ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, (నవభూమి):** నార్త్ ఇండియన్ ఫుడ్ కి ప్రసిద్ధి చెందిన లజీజ్ అఫేర్ ఇప్పుడు హైదరాబాద్ లో ఎంట్రీ ఇచ్చింది. జూబ్లిహిల్స్ రోడ్ నంబర్ 45లో ఈ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఓపెనింగ్ సెరిమొనీలో ఇన్నాటో హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ యశ్ త్రివేదీ, లజీజ్ అఫేర్ ........ తదితరులు పాల్గొన్నారు. 1999లో ప్రియాంక్ సుఖిజా ఈ బ్రాండ్ ను ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఫుడ్ లవర్స్ ను లజీజ్ అఫేర్ ఆకట్టుకుంటోంది. ట్రెడిషనల్ కర్రీస్, తందూరీ కబాబ్, లేటెస్ట్ వంటకాలతో కూడిన ప్రత్యేకమైన మెనూ ఇందులో స్పెషాలిటీగా చెప్పొచ్చు. ఇవన్నీ హైదరాబాదీల మనసు దోచేస్తాయి. వారికి నార్త్ ఇండియన్ అనుభూతిని అందిస్తాయి. మటన్ షికంపురి, పత్తర్ కా ఘోష్, షాదీ కా లాల్ చికెన్, దాల్ లజీజ్ వంటి ప్రత్యేక వంటకాలు నోరూరిస్తాయి.

ఇన్నాటో హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ యశ్ త్రివేదీ మాట్లాడుతూ లజీజ్ అఫేర్ ను హైదరాబాద్ కు తీసుకురావడం సంతోషకరమని చెప్పారు. ఇది నగరవాసులకు అద్భుతమైన డైనింగ్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని



తెలిపారు. సంప్రదాయం, ఆధునికతల మేళవింపును భోజన ప్రియులకు పరిచయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కాగా, లజీజ్ అఫేర్ లో ఏప్రిల్ 26 నుంచి లంచ్, డిన్నర్ చేయొచ్చు. రుచికరమైన భోజనాన్ని ఆస్వాదిస్తూ.. ఒక మధురానుభూతిని ఇందులో పొందవచ్చు.

# టీయూడబ్ల్యూజేతోనే జర్నలిస్టులకు న్యాయం

■ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** జర్నలిస్టులకు టి యూ డబ్ల్యు జే తోనే న్యాయం జరుగుతుందని, వారి సంక్షేమం కోసం నిస్వార్ధంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 ఏళ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు.శనివారం మల్కాజిగిరి లోని పద్మావతి ఫంక్షన్ హాలులో, టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు.

ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ



సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, చావ శంకర్, రాజేశ్వర్ రెడ్డి, తేజ, రమణారెడ్డి, జానకి రామ్, పవన్, హరిక్రిష్ణ, మహేష్, సుబ్బారావు, రాజేష్, కుమ్మరి రాజు, మనోహర్, కృష్ణ మూర్తి, నాగరాజు, ప్రభాకర్, ఉదయశ్రీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

**పలువురు టీయూడబ్ల్యూజేలో చేరిక**

టీయూడబ్ల్యూజే - ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజిగిరి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమక్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరారు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, లవ కుమార్, విశాల్ యాదవ్, శివ కుమార్, మండే సురేష్, సంగమేశ్వర్, రెహ్మాన్, శ్రీకాంత్ లతో పాటు పలువురు జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వం తీసుకున్నారు.

# మరో మహిళతో భర్త సహజీవనం: పోలీసులకు భార్య ఫిర్యాదు

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 26, నవభూమి ప్రతినిధి :** ఒక యువతి తన భర్త, అత్తమామలతో పాటు కుటుంబ సభ్యులు కలసి అదనపు కట్నం కావాలని డిమాండ్లతో వేధించారని, చివరికి భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని సహజీవనం చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఐడిపిఎల్‌కు చెందిన కర్రి దీప్తి రాణి (33) అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఆమె 2019 నవంబర్ 21న సనపాల శివాజీ రావుతో పెళ్లి జరిగిందన్నారు. పెళ్లి సమయంలో ఆమె కుటుంబం నుంచి 5 తులాల బంగారం, 7 లక్షల నగదు, అక్కచెల్లెళ్ల కోసం 2 లక్షలు, ఫర్నిచర్ రూపంలో మరో 2 లక్షల రూపాయల విలువైన వస్తువులు ఇచ్చారని తెలిపారు. 2021లో గర్భవతి అయిన దీప్తి రాణి, డెలివరీ కోసం తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. 2022 ఫిబ్రవరి 9న ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే భర్త చిన్నచిన్న విషయాలకే గొడవపడతాడని, ఒక నెలలో తన ఇంటికి తిరిగి రమ్మని, లేట్ చేస్తే విడాకుల కోసం పత్రాలు పంపిస్తానని బెదిరించాడని ఆమె ఆరోపించింది. గర్భధారణ సమయంలో అత్త మాతృమూర్తి జలజాక్షి (మృతురాలు), మామ లక్ష్మణరావు, మరిది సోదరీమణులు వల్లూరు మమత, ఎస్ రాజేశ్వరి ఆమెను అదనపు సంపద కోసం మానసికంగా, శారీరకంగా వేధించారని తెలిపారు. భర్త శివాజీ రావు నిత్యం దాడి చేసి, కూతురు పుట్టిన తర్వాత మరింత ద్వేషం పెంచుకున్నాడని ఆమె వివరించారు. అతని తాత మామ కూడా విడాకుల కోసం ఒత్తిడి చేయడమే కాకుండా, మరో వివాహం చేయాలని కుతంత్రం చేసినట్లు పేర్కొన్నారు. భర్త అత్తయ్య సూర్యకళ, ఆమె కుమారుడు చక్రవర్తి కూడా ఇదే కుట్రలో భాగమయ్యారని ఆరోపించారు. తల్లి మృతికి సంబంధించిన కార్యక్రమానికి హాజరైనప్పుడు కూడా ఆమెను కుటుంబ




సభ్యులు హేళన చేస్తూ మాట్లాడి, చివరికి ఇంటి తాళం వేసి వదిలేసి వెళ్లిపోయారని పేర్కొన్నారు. అనంతరం ఆమె ఒంటరిగా హైదరాబాద్‌కు తిరిగి వచ్చిందని తెలిపారు. భర్త మారతాడేమోనని కొంతకాలం ఎదురు చూసినా ఫలితం లేకపోయిందని, తాజాగా సమీప నివాసి వాచ్‌మెన్ ద్వారా భర్త మరో మహిళతో కలిసి నివసిస్తున్నట్లు తెలిసిందని వెల్లడించారు. దీనిపై ఆమె ఏప్రిల్ 26న ఉదయం 7:30 గంటలకు కెపిఎచ్‌బి వెళ్లి చూసేసరికి భర్త మరో మహిళతో సహజీవనం చేస్తున్నట్లు గుర్తించిందని, గత రెండు సంవత్సరాలుగా వారి అక్రమ సంబంధాన్ని కుటుంబ సభ్యులు కూడా తెలుసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సంక్షేమ సంఘాలకు తన వంతు సహకారం అందిస్తా: నారాయణ



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో నూతనంగా జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో నూతనంగా కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన బి.వి.నారాయణ కి,ప్రధాన కార్యదర్శి ఎ.ఉమాపతి రావుకి,ఉపాధ్యక్షులు బి.సతీష్ కి ట్రెసరర్ ఎం.శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ కాలనీ లో ఉన్న సమస్యలు 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి దృష్టికి తీసుకురావాలని కాలనీ సభ్యులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు,వి.శ్రీకాంత్,పీవీ శ్రీనివాస్, ఎం.కొటేశ్వర్ రావు, నాగేష్, గణేష్, బి.మల్లేష్, కృష్ణమూర్తి, మల్లేష్గౌడ్, జ్ఞానేశ్వర్గౌడ్, కుమార్, ఎం.రాజు,యు.కుమార్, శివాజీ పాల్గొన్నారు.

# మహనీయుల వారసత్వాన్ని, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలి :సురేష్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(, నవభూమి ప్రతినిధి)** సూరారంకాలనీ తెలుగు తల్లి నగర్ లో ఏర్పాటు చేసిన మహనీయులు ఉత్సవలలో పాల్గొని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మహనీయుల విగ్రహలకు పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతు.మహనీయుల ఉత్సవాలు అంటే దేశం, సమాజం, మరియు మానవాళికి గొప్ప సేవ చేసిన వ్యక్తుల జయంతి ఉత్సవాలను నిర్వహించడం. ఈ ఉత్సవాల్లో మహనీయుల ఆశయాలను స్మరించుకోవడం, వారి సేవలను గుర్తుచేసుకోవడంసరైందని సురేష్ రెడ్డి అన్నారు.పప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుల వారసత్వాన్ని, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లినప్పుడే వారికి నిజమైన నివాళి అని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, 129 డివిజన్ అధ్యక్షులు భాస్కర్, సుభాష్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, రాజు గౌడ్,డివిజన్ యూత్ అధ్యక్షులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

■ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు





**కూకట్పల్లి, ఏప్రిల్ 26, (నవభూమి ప్రతినిధి) :** వరంగల్ లో ఎలుకతుర్తి క్రాస్ రోడ్ వద్ద ఆదివారం జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ కు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం 4:00 గంటలకి జరిగే సభకు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్, హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎర్రవెల్లి సతీష్ రావు, మల్లారెడ్డి, రామకృష్ణ, పి శ్రీకాంత్ ముదిరాజ్, బిఎస్ఎన్ఎల్ కిరణ్ యాదవ్, గోపు శ్రీనివాస్, రోజా, అల్లావుద్దీన్ పటేల్, శ్రీకాంత్ యాదవ్, నక్క శ్రీనివాస్, కలీం, సంజీవరెడ్డి, సుబ్బరాజు, తదితరులు కలిసి నియోజకవర్గము నుండి సుమారు 5000 మంది 100 బస్సులు 200 వెహికల్స్ లో వెళ్లడానికి భారీగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యమకారులు సీనియర్ నాయకులు కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు కూడా వచ్చి 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు రావలసిందిగా కోరారు

# మూడు రోజుల ఒరియంటేషన్ కార్యక్రమం ప్రారంభం

**ఎల్బీనగర్ ఏపిల్ 26, (నవభూమి ప్రతినిధి) :**ప్రముఖ విద్యావేత్త డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి నేతృత్వంలో ఓక్వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ సమారిటన్ పబ్లిక్ స్కూల్స్లో మూడు రోజుల ఒరియంటేషన్ కార్యక్రమం ప్రారంభం

హైదరాబాద్ నగరంలో ఉన్న ఓక్వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్మరియు సమారిటన్ పబ్లిక్ స్కూల్స్ లో మూడు రోజుల పాటు నిర్వహించే ఒరియెంటేషన్ కార్యక్రమానికి ఈరోజు శుభారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్స్కి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్, ప్రిన్సిపాళ్లు, ఇన్ఛార్జ్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యావేత్త, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్, సమారిటన్ పబ్లిక్ స్కూల్స్ వైస్ చైర్మన్, పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు తన ముఖ్య ప్రసంగంలో విద్యా వ్యవస్థలో పిల్లల సమస్యలు పరిష్కార మార్గాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

ప్రస్తుత కాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న ఆత్మవిశ్వాస లోపం, అధ్యయన లోటులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలను గుర్తించి, వాటిని ఎదుర్కొనే నాలుగు ముఖ్య మార్గాలను ఆయన వివరించారు:

1. ప్రారంభ దశలో గుర్తింపు సమర్థించడము పిల్లల్లోని బలహీనతలను తొందరగా గుర్తించి, తగిన పద్ధతుల్లో వారికి విద్యా భావోద్వేగ మద్దతు ఇవ్వాలని సూచించారు.
2. గురువుల సాధికారత ఉపాధ్యాయులు తమ పాత్రను నిబద్ధతతో నిర్వర్తించేందుకు వారికి మానసిక ఉత్సాహం, శిక్షణ, అభివృద్ధికి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.
3. తల్లిదండ్రుల భాగస్వామ్యం విద్యార్థుల ఎదుగుదల కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య పరస్పర సమన్వయం, కమ్యూనికేషన్ అవసరాన్ని ఎత్తి చూపారు.
4. ఆత్మనిర్భర అధ్యయన శైలి పర్యావరణ అవగాహన - జిజ్ఞాసను పెంపొందించే తరగతులు, స్వతంత్రంగా ఆలోచించేందుకు ప్రోత్సహించే విద్యా విధానాలు, ప్రకృతితో మానవ సంబంధాన్ని పెంపొందించే విద్య పద్ధతులు అమలుపరచాలని ఆయన సూచించారు.

"పిల్లలకు చదువుకోవడం మాత్రమే కాదు, జీవించడానికీ విద్య అవసరం. ఆ జీవితం ప్రకృతితో?న్నితమైనదిగా ఉండాలి" అంటూ ఆయన సందేశం ఇచ్చారు. 21వ శతాబ్ద విద్యా వ్యవస్థలో టెక్నాలజీతో పాటు మానవీయ విలువలు, శాస్త్రీయ దృష్టితో పాటు సమాజ బాధ్యత కూడా అవసరం అని ఆయన హితవు పలికారు.

ఈ ఒరియెంటేషన్ ప్రోగ్రాం ప్రధాన ఉద్దేశ్యం: ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యా నాయకులు కలిసి పని చేస్తూ, పిల్లలను సజ్జమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన, సమాజపరంగా బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే.

మరిన్ని రెండు రోజులు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో ప్రాముఖ్యమైన శిక్షణలు, ఇన్టరాక్టివ్ సెషన్లు, క్లాస్ మేనేజ్మెంట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, విద్యార్థుల ఒత్తిడిని తగ్గించే నూతన మానవీయ పద్ధతులపై చర్చలు జరగనున్నాయి.

ఈ ఒరియెంటేషన్, నూతన విద్యా దిశకు దారితీసే గొప్ప అడుగు అని









# దుండిగల్ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

### కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ :26:( నవభూమిప్రతినిధి )** దుండిగల్ గ్రామం లో నీటి సమస్య నీ పరిష్కరించాలని , వాటర్ ప్లాంట్ లో మున్సిపల్ వాటర్ బిల్డింగ్ నీ వాడుకుంటూ ప్రైవేట్ లాగ అధికంగా రుసుమును వసూల్ చెస్తున్నారని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కావాలి గణేష్ మాజీ కౌన్సిలర్ అమరం గోపాల్ రెడ్డి నాయకులు తురాయి పండుగౌడ్ దొంతి మహేష్ ముదిరాజ్ జక్కుల గోపాల్ యాదవ్ ఉప్పరి కృష్ణ ఇటూరి వేణుగోపాల్ వాపుల శ్రీనివాస్ తక్కడ క్రీష్ణ

# జీడిమెట్ల డిపోలో ప్రగతి చక్రాలకు పురస్కారాల అందజేత




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డిపో లో ప్రతిభ కనబరిచిన వివిధ విభాగాల ఆర్టీసీ ఉద్యోగులకు, డిపో మేనేజర్ ఆంజనేయులు సార్ సమక్షంలో ,ప్రగతి చక్రం పురస్కారాలు అందచేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా డివై ఆర్ఎఓ కూకట్పల్లి అపర్ణ కళ్యాణి హాజరయ్యారు ,ఆర్టీసీ ఉద్యోగుల నూతన ఉత్సాహం నింపుతూ , డిపో అభివృద్ధికి పాటుపడాలి అని తెలియచేస్తూ ,ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మెదులుతూ, వారికీ మెరుగైన ప్రయాణ సౌకర్యంసురక్షితమైన ప్రయాణం సౌకర్యం కొనసాగింప చేసి ,తమ,తమ గమ్యస్థానాలకు చేరుకోవాలి అని ఆర్టీసీ ఉద్యోగులకు తెలియచేయడం జరిగింది. తదనంతరం ప్రగతి చక్రం పురస్కారాలు అందుకున్న ఆర్టీసీ ఉద్యోగుల అందరికి శుభాకాంక్షలు తెలియచేస్తూ, ప్రగతి చక్రం పురస్కారాలు అందుకున్న వారిని ఆదర్శనంగా తీసుకోని, మిగితా ఆర్టీసీ ఉద్యోగులు సైతం ప్రగతి చక్రం పురస్కారాలు అందుకోవాలని తెలియచేశారు . ఈయొక్క కార్యక్రమము లో ఆర్టీసీ ఉద్యోగులు అందరు పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది

# భూ భారతితో ప్రజలకు ఒరిగేదేమీ ఏమిలేదు: బీజేపీ నేత పీసరి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ గండిమైసమ్మ భూ భారతి చట్టం అవగాహన సదస్సులో దుండిగల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ కి భూ సమస్యలపై వివరణ ఇచ్చి ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు పథకాలు మారుతున్నాయి అధికారులు వారే చట్టాలు అవే ఉంటాయి కొన్ని అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి అనుకూలంగా చట్టాలు చేసుకుంటున్నారు సమస్యలు మాత్రం అట్లనే ఉంటున్నాయి వీటివళ్ళ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు అని అధికారులను నీలదీయడం జరిగింది



# ఫ్లెక్సీలు చింపడం లాంటి చిల్లర పనులు మానుకోవాలి

- ప్రజా పాలన, ప్రజా శ్రేయస్సు, సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపై దృష్టిపెట్టాలి : బిఆర్ఎస్ శ్రేణులు

**కుత్బుల్లాపూర్ - ఏప్రల్ 26:(నవభూమి ప్రతినిధి)** ఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంబురాలకు సిద్ధమవుతుంటే, కాంగ్రెస్ నాయకులు, వారి మోచేతి నీళ్లు తాగే కొందరు అధికారులు మాత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రం ఫ్లెక్సీలు చింపుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకుల మాటలు విని అత్యుత్సాహం చూపించి ఫ్లెక్సీలు చింపివేయడం, తొలగించడం లాంటి పనులను చేస్తూ బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందులకు గురి చేసే ఉద్యోగులపై రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను తొలగిస్తూ రజతోత్సవ వేడుకలను భంగపరచామని శునకానందం పొందవచ్చు గాని, తెలంగాణ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, పెద్దలు కేసీఆర్ గారిపై ఉన్న ప్రేమ, మా ఆ పార్టీపై ఉన్న ప్రేమ, నమ్మకాన్ని తగ్గించలేరని, తెలంగాణ బంగారు భవిష్యత్తుకు బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను అర్ధరాత్రి సమయంలో డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసి విభాగాల సిబ్బంది చింపివేయడంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తా లో ధర్నా నిర్వహించారు.అనంతరం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ లకు చెందిన ఉప కమిషనర్లను కలిసి అర్ధరాత్రి వేళలో ఫ్లెక్సీలను చింపిన ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్, ఫిరోజ్, నరేందర్ రెడ్డి, బ్రహ్మానంద చారి, బసవేశ్వర్, జయకృష్ణ, యేసు, ఇస్మాయిల్, చిన్నా చౌదరి, మహేష్, రమ్మీ, శివ నాయక్, జునైద్, ప్రసాద్, ఆసిఫ్, మోసిన్ పాల్గొన్నారు.













# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన జెఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి

- విశ్వవిద్యాలయ అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక
- విద్యార్థులకు ఆచరణాత్మక పరిజ్ఞానం, నూతన కోర్సులు ప్రవేశ పెట్టేందుకు విశ్వవిద్యాలయం కృషి
- విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలను అభినందించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 26, నవభూమి ప్రతినిధి :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టీయూహెచ్) వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టీ. కిషన్ కుమార్ రెడ్డి శనివారం నాడు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌ను సందర్శించి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి విశ్వవిద్యాలయం అభివృద్ధికి చేపట్టిన తాజా కార్యక్రమాలపై గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశోధన రంగంలో నూతనతకు ప్రాధాన్యత, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించడం, పరిశ్రమలతో సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. భవిష్యత్ ప్రణాళికలపై





కూడా గవర్నర్‌కు వివరించిన వీసీ, విద్యార్థులకు ఆచరణాత్మక పరిజ్ఞానం అందించేందుకు నూతన కోర్సులు ప్రవేశపెట్టాలని విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని చెప్పారు. పరిశోధనలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు నేషనల్ మరియు ఇంటర్నేషనల్ సంస్థలతో భాగస్వామ్యాలను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చొరవలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించారు. విద్యా ప్రమాణాల పెంపుతోపాటు పరిశోధన రంగంలో విశ్వవిద్యాలయం దిశానిర్దేశకంగా ముందుకు సాగుతుండడం సంతోషకరమని గవర్నర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత పురోగతి సాధించాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## బే విండో" ఫర్నిచర్ - డెకోర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి లోని హైందవ నిమంత్రన్ నందు “బే విండో ఫర్నిచర డెకోర్ ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఉత్పత్తులను వినియోగదారులకు అందజేయడంలో ఎగ్జిబిషన్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నాయకులు ప్రవీణ్ రావు, షన్ను తదితరులు పాల్గొన్నారు

## చింతల్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం: కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫ్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ లో గల శ్రీనివాస్ నగర్ కాలనిలో రూ 5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ ఎత్తు పెంచే పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ గోడ ఎత్తు తక్కువ ఉండటం వలన అల్లరిమూకలు గుర్తు తెలియని వ్యక్తులు వల్ల చుట్టుపక్కల ఇల్లు వాళ్ళు ఇబ్బందికి గురువుతున్నారని మా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే ఈ ప్రతిపాదనలు పంపించి ప్రహరీ గోడ పనులు మంజూరు చేపించాము అని అన్నారు ఈ కార్యక్రమంలో అశోక్నన్యాక్ నాగరాజు, కాలనీ సంక్షేమ సంఘము అధ్యక్షులు నర్సింగ్ రావు,గోపాల్,శంకర్,స్వప్న, రమణయ్య,పండరి బాబు,అశోక్,తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న మోగావత్ సుజాతా సాయికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన : ప్రవీణ్ నాయక్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** నియోజవర్గం బిఆర్ ఎస్ వి సీనియర్ నాయకులు కొర్ర ప్రవీణ్ నాయక్ దుండిగల్ తండా 1లోని నివసించే మెగావత్ సుజాత బాయ్ ఆరోగ్య సమస్య తోహాస్పిటల్లో చికిత్సొందినారు, కుతుబుల్లాపూర్ ఏ మ్మెల్యే కెపి వివేకానంద తెలియచేస్తే వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 22500 చెక్కుని మంజూరు చేయించారు, మంజూరు చేసిన చెక్కు ని కొర్ర ప్రవీణ్ నాయక్ బాధితులకు అందజేశారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**రామకృష్ణాపూర్–నవభూమి–** ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మండిపడ్డారు.పట్టణంలోని స్థానిక రాజీవ్ చౌక్ లో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యల వల్ల అమాయక ప్రజలు, పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఉగ్రవాదులను కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందినదని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, కాదండీ సాంబయ్య, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, మామిడి గోపి, ఎగుడ మొండి, సిర్ల ముకుందరేడ్డి, చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేట్‌లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

- ఆకుల సతీష్ టీమ్
- నిజాంపేట్ వాటర్ వర్క్స్ డిజేఎం చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేత
- కమర్షియల్ వాటర్ సప్లయి తగ్గి ంచి ప్రజలకు మంచినీటిని అందించాలి
- నిజాంపేట్ వాటర్ వర్క్ కార్యాలయం ముందు సతీష్ తో పాటు, గ్రామస్తులు కలిసి,మంచినీటి సమస్యను పరిష్కరించాలని ధర్నా
- ప్లే కార్డుతో నిరసనతో పాటు నినాదాలు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ ప్రతిరోజు 45 తాగునీరు కార్పొరేషన్కు పంపిణీ చేయాలి కానీ 25% రావడం లేదు, అంతేకాకుండా వారానికి ఒకసారి త్రాగునీరు ఇవ్వడం వాటర్ ట్యాంకర్ బిజినెస్ కన్నా వచ్చిన నీరూ కాలనీలకు సప్లై చేయాలని గోదావరి నీళ్లు వచ్చే విధంగా చూడాలని %�adr% కార్పొరేషన్ అవసరాలకి4.5 కోట్ల తాగునీరు టిఏఓ పొందే విధంగా ఉత్తర్వులు పొందే విధంగా అధికారులు చర్య తీసుకోవాలి ప్రజలతో కలిసి నిరసన తెలపడమే కాకుండా కార్పొరేషన్ వాటర్ వర్క్స్ డీజేఎం చంద్రశేఖర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. వాటర్ సమస్యను పరిష్కరించకుంటే వచ్చే నెలలో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి వాటర్ వర్క్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది' నీళ్లు తక్కువబి బిల్లులు ఎక్కువ. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో వాటర్ వర్క్ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ అవసరాలకి 45 అవసరమైతే 25 వరకు మాత్రమే త్రాగునీరును సప్లై చేస్తున్నారని మరియు వారానికి ఒక్కసారి కూడా త్రాగునీరు ఇవ్వలేని పరిస్థితి మరియు టాంకర్ల బిజినెస్ బంద్ చేయండి గోదావరి నీళ్లు నిజాంపేట్ కార్పొరేషన్ కి మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గత నాలుగు సంవత్సరాలుగా పలుమార్లు ఫిర్యాదులు ధర్నాలు చేసిన అధికారులు చర్యలు తీసుకోనందుకు నిరసన ధర్నా చేయడమే కాకుండా వాటర్ వర్క్ డీజిఎంకే ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మూడు గ్రామాల మంచినీటి సరఫరా బాధ్యతను చేపట్టిన దురదృష్టం ఏమంటే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు గ్రామాల నందు దాదాపూ 4 లక్షల వరకు జనాభా కలదు, జనాభా వాటర్ పైప్లైన్ కనెక్షన్స్ దాదాపు 20000 వేల పైచిలుకు వరకు ఉన్నాయి భవిష్యత్తును దృ పెట్టుకుని దాదాపుగా 13.5%వీ+ఙ రాతీ 45మీాఙ% త్రాగునీరు వాటర్ కావలసిన, 4సంవత్సరంగా కార్పొరేషన్లు మూడు గ్రామాలకు దాదాపుగా 7.5%వీ+ఙ(2.5/4.5 జతీ.\%) కూడా త్రాగునీరు రోజువారీగా రాని పరిస్థితి. ఈపరిస్థితుల వల్ల ప్రతి పౌరునికి %నవీఔాడూదీ% నిబంధనల ప్రకారం ప్రతి పౌరుడికి 130 మీటర్ల ఇవ్వాలి కదా, 60-70 లీటర్లు కూడా ఇవ్వలేని పరిస్థితి .అసలే వేసవి కాలం నీటి ఎద్దడి తీవ్రతరం కావడం వల్ల కనీసం తాగునీరు కూడా దొరకని పరిస్థితి. ఈసమస్యని అధిగమించడానికి మున్సిపల్ కార్పొరేషన్ మరియు %నవీఔాడూదీ% అధికారులు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తక్షణమే నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్కి ప్రతిరోజు 13%వీ+ఙ% తాగునీరు కార్పొరేషన్కి వచ్చే విధంగా వాటర్ బోర్డు నుంచి ట్రాన్స్ మిషన్ ఆ ర్డర్ టిఏఓవచ్చే విధంగా చూడకపోవడమే కాకుండా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నందు రాజీవ్ గాంధీ నగర్, రాజీవ్ గృహకల్ప సాయి నగర్, ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ తదితర మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉండే, ఈ ప్రాంతాల యందు తాగునీరు కనెక్షన్ ఉన్న వారంలో 15 రోజులకి ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా వస్తుంది. ఈ కాలనీల మంచినీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా కాంట్రాక్టర్లతో చేస్తున్నారు. దీనివల్ల బలహీన వర్గాలు ఉండే ఈ ప్రాంతంలో నీటి ఎద్దడిని మరియు త్రాగునీరు సమస్య తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపించే దిశగా ప్రతిరోజు త్రాగునీరు అందించే విధంగా చూడడమే కాకుండా బలహీన వర్గాల కాలనీలకు పైప్లైన్ ఒక్క రూపాయికి వాటర్ కనెక్షన్ ఇవ్వాలని %ఙ% అదే విధంగా కార్పొరేషన్ అవసరాలకి కావలసిన 45 వాటర్ కావాలంటే తక్షణమే గోదావరి నుంచి వచ్చే పైప్లైన్ ద్వారా మాత్రమే సప్లై చేసే అవకాశం కలదు కావున వాటర్ వర్క్స్ పై అధికారులతో మాట్లాడి కార్పొరేషన్ కి గోదావరి నీళ్లు కేటాయించే విధంగా ఉత్తర్వులు తేవాలని మరియు కార్పొరేషన్ ప్రజా అవసరాలకి వాటర్ సప్లై చేయకపోవడం కాకుండా వాటర్ ట్యాంకర్ ద్వారా అమ్మకం చేయడం తక్షణమే విరమించుకొని ఆ నీరే ప్రజలకి అందించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకుండా ప్రజలను త్రాగునీటికి ఇబ్బందులకు గురి చేస్తే వచ్చే నెలలో వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, చందు, ఎల్ల స్వామి, హనుమయ్య, సుధాకర్ రెడ్డి, ప్రతాప్ ఇతర కాలనీల ప్రజలు పాల్గొన్నారు





# డబ్బులకు అమ్ముడుపోతున్న టీయు అడ్మిషన్స్ డైరెక్టర్ రాధ, రిజిస్ట్రార్ హనుమంతరావు చర్య తీసుకోవాలి

- ఎర్ర యాకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాదిగ జర్నలిస్ట్ ఫోరం



| | | | | |
|---|---|---|---|---|
| 2123001 | YAKAIAH ARRA | China RAMAIAH | SC | 57 |

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 26 (నవభూమి ప్రతినిధి)** అవినీతి అక్రమాలకు పాల్పడుతూ డబ్బులకుపిహెచ్డ్అడ్మిషన్లుఅమ్ముకుంటున్న తెలుగు యూనివర్సిటీ ప్రస్తుతం సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ రిజిస్టర్ హనుమంతరావు అడ్మిషన్స్ డైరెక్టర్.బి.రాధ పై చర్యలు తీసుకోవాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్రఉపాధ్యక్షులు ఎర్ర యాకన్న ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 2023 24 సంవత్సరానికి పీహెచ్డీ అడ్మిషన్స్ కోసం నోటిఫికేషన్ ఇవ్వగా అప్లై చేసుకుని పరీక్షలు రాసి ఇంటర్వ్యూలకు హాజరై అయి ఫలితాల కోసం వేచి చూడగా తనకంటే తక్కువ మార్కులు వచ్చినవారికి ఏవిధంగా పిహెచ్డి అడ్మిషన్స్ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. విశ్వవిద్యాలయంలో డబ్బులకు అమ్ముడుపోయి పిహెచ్డి సీట్లను అమ్ముకుంటున్న అడ్మిషన్ డైరెక్టర్ రాధా యూనివర్సిటీ రిజిస్టర్హనుమంతరావులపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ కి తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పిహెచ్డి అడ్మిషన్స్ మార్కుల ఆధారంగా ఇస్తున్నారా లేకపోతే ఇష్టానుసారంగా డబ్బులకు అమ్ముకునీ అడ్మిషన్స్ ఇస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు